

మాట్లాడుతున్న శాస్త్రవేత్త ఖాసీం

# ఉత్పాదకత పెరుగుదలకు పీఎల్‌సీ దోహదం

**వేటపాలెం, న్యూస్‌టుడే:** పరిశ్రమల్లో పీఎల్‌సీ ఉపయోగించడం వల్ల ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని హైదరాబాద్ సైంటిఫిక్ రీసెర్చ్ టెక్నాలజీ సీనియర్ శాస్త్రవేత్త ఎస్కే ఖాసిం అన్నారు. ఆధునిక పరిశ్రమల్లో ఆటోమిషన్ ప్రక్రియను ఉపయోగిస్తున్నట్లు పేర్కొన్నారు. సెయింట్‌ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఈసీఈ విద్యార్థులకు రెండు రోజులపాటు జరుగనున్న పీఎల్‌సీ, స్కాడా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సదస్సుకు కళాశాల ప్రధానాచార్యుడు డాక్టరు పి.రవికుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ సాంకేతిక విషయాలపై అవగాహన పెంచుకోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచుకునేందుకు అవకాశం ఉందన్నారు. సదస్సును కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రారంభించారు. కళాశాల అక్రిడేషన్ డైరెక్టర్ డాక్టరు సీఎస్‌రావు, ఈసీఈ ప్రధాన విభాగాధిపతి కె.జగదీష్‌బాబు, మేనేజర్ ఆర్వీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 'మీకోసం' కార్యక్రమానికి 101 అర్జీలు

**చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే:** మండల రెవిన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 101 అర్జీలు వచ్చాయని తహసీల్దార్ సత్యనారాయణ తెలిపారు. గృహనిర్మాణానికి 51, రేషన్‌కార్డులకు 26, ఎన్ఎఫ్‌బీఎస్‌కు 4, పింఛన్లకు 19, మరుగుదొడ్డి నిర్మాణానికి అర్జీలు వచ్చాయని వివరించారు.



అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్

## వేటపాలెంలో 46 వినతులు

**బాపయ్యనగర్(వేటపాలెం), న్యూస్‌టుడే:** స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ కేఎల్ మహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మీకోసం కార్యక్రమంలో ప్రజల నుంచి 46 వినతులను అధికారులు స్వీకరించారు. వీటిల్లో రేషన్‌కార్డులకు 13, నివేశన స్థలాలకు 23, పింఛన్లకు 4, గృహ నిర్మాణ రుణాలకు 3, పాస్‌పుస్తకానికి ఒకటి, సర్వేకు రెండు వినతులున్నాయి. ఎంపీడీవో చింతా బాలకృష్ణారావు, చేనేత అభివృద్ధి అధికారి బాలాజీనాయక్, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



వినతిపత్రం స్వీకరిస్తున్న తహసీల్దార్ మహేశ్వరరావు